

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 23 జూలై 2021 సంపుటి : 02 సంచిక :357 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఆగస్టు 15న డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ప్రారంభం

ప్రతి జిల్లాలో నెలకు రెండు సార్లు మెగా జాబ్ మేళా

ఐటీ శాఖపై మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సమీక్ష

ఈఎంసీ, ఐటీ ప్రమోషన్, పాలసీ తదితర అంశాలపై చర్చ



అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. ఇకపై రాష్ట్రంలో ప్రతి జిల్లాలో నెలకు రెండు సార్లు మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఆగస్టు 15న డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభిస్తామని తెలిపారు. గురువారం ఆయన ఐటీ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈఎంసీ, ఐటీ ప్రమోషన్, పాలసీ తదితర అంశాలపై చర్చించారు. ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్కిల్ కాలేజీల పనుల పురోగతి, నిధుల సమీకరణలో వేగానికి చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులతో సంప్రదించి నిధులు తెచ్చుకునే మార్గాలపై అన్వేషించాలని సూచించారు. స్కిలింగ్ కోర్సులు, ట్రైనింగ్, ప్రమోషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్‌ని అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ ప్రాధాన్యత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కిల్ కాలేజీలను ప్రభుత్వం నిర్దేశించిన రూ.20 కోట్ల బడ్జెట్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దే డిజైనింగ్‌లు కూడా పూర్తయ్యాయని మంత్రికి ఏపీఎస్ఎస్డీసీ ఎండీ బంగారు రాజు వివరించారు. నెల్లూరు జిల్లాలోని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వెంకటగిరి, కర్నూలు జిల్లా డోన్ స్కిల్ కాలేజీల భూ సేకరణ పనుల పురోగతిపై మంత్రి గౌతమ్ రెడ్డి ఆరా తీశారు. అత్యాధునిక కోర్సుల ద్వారా శిక్షణ అందిస్తే ఉద్యోగాల కల్పన సులభమవుతుందని మంత్రి వెల్లడించారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న స్కిల్ కాలేజీ భూసేకరణ పనిని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

## అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి: సీఎం జగన్



అమరావతి: అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై 'వైఎస్సార్ కాపునేస్తంవ లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. వరుసగా రెండో ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,27,244 మంది పేద మహిళలకు రూ.490.86 కోట్ల ఆర్థిక సాయాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా లబ్దిదారుల ఖతాల్లోకి నగదు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 'వైఎస్సార్ కాపునేస్తంవ లబ్దిదారులు.. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కాపులు బీసీలా? ఓసీలా? అన్న అయోమయానికి గురిచేసిందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా న్యాయ వివాదాలు సృష్టించిందని తెలిపారు. దాని వల్ల అగ్రవర్ణ పేదలకు ప్రయోజనాలు అందని పరిస్థితి ఏర్పడిందని సీఎం చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్లతో కాపులకు మేలు జరుగుతుందని, విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో వర్షాలు

అమరావతి: వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం



ప్రభావంతో కోస్తాంధ్రలో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయని పేర్కొంది. కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయని తెలిపింది. తీరం వెంబడి గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## ఎన్నికల అనంతర హింసపై విచారణలో మమత ప్రభుత్వం విఫలం : హైకోర్టు

కోల్‌కతా : ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో జరిగిన శాసన సభ ఎన్నికల అనంతరం చెలరేగిన హింసాకాండపై వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని కలకత్తా హైకోర్టు పేర్కొంది. ప్రభుత్వం సక్రమంగా దర్యాప్తు జరపకపోవడం వల్ల విచారణ కార్యకలాపాలు ప్రతికూలంగా మారాయని తెలిపింది. ఈ హింసాకాండపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం గురువారం ఈ వ్యాఖ్యలు చేసింది. శాసన సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత



పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు జరిగాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ సంఘటనలు జరిగినపుడు శాంతిభద్రతలు ఎన్నికల కమిషన్ పరిధిలో ఉన్నాయని టీఎంసీ చెప్తోంది. టీఎంసీ కారణంగానే హింస చెలరేగిందని బీజేపీ చెప్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన జాతీయ మానవ హక్కుల కమిషన్ బృందం ఇటీవల ఓ నివేదికను హైకోర్టుకు సమర్పించింది. రాజకీయ నాయకులు-అధికారగణం-క్రిమినల్స్ మధ్యనున్న సంబంధాలను ఈ హింసాకాండ వెల్లడిస్తోందని ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. హింసాత్మక సంఘటనలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చేత దర్యాప్తు జరిపించాలని తెలిపింది. విచారణలను పశ్చిమ బెంగాల్ వెలుపల జరిపించాలని సలహా ఇచ్చింది. ఈ నివేదికపై సమాధానాన్ని జూలై 26నాటికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ జూలై 28న జరుగుతుందని తెలిపింది.

## పార్లమెంట్‌లో వాయిదాల పర్వం

విపల ఆందోళనలతో గందరగోళం



దిల్లీ: పార్లమెంట్‌లో మళ్లీ అదే సీన్ రిపీటయ్యింది. వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. అయితే, పెగాసస్ హ్యాకింగ్, రైతుల ఆందోళన, ఇతర అంశాలపై చర్చ జరపాలంటూ ప్రతిపలు పట్టుబట్టాయి. సభ కార్యకలాపాలను అడ్డుకున్నాయి. దీంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే విపక్ష ఎంపీలు ఆందోళన మొదలుపెట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. విపల ఆందోళనల నడుమే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల గంట చేపట్టారు. అయితే ప్రతిపక్ష ఎంపీలు నిరసనను ఉద్ధృతం చేశారు. స్పీకర్ వారిని వారించారు. సభ మర్యాదను కాపాడాలని, అన్ని అంశాలపై చర్చిద్దామని అన్నారు. అయినప్పటికీ వారు ఆందోళన ఆపకపోవడంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఆ తర్వాత సభ మళ్లీ మొదలవగా.. విపలు ఆందోళనకు దిగాయి. వీరి నిరసన నడుమే కేంద్రం పలు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లడంతో ఆగ్రహానికి గురైన స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే గందరగోళం నెలకొంది. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఆ తర్వాత సభ ప్రారంభమైనప్పటికీ.. విపల నినాదాలు కొనసాగాయి. దీంతో కొద్ది క్షణాలకే రాజ్యసభ మళ్లీ వాయిదా పడింది. మరోవైపు నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా ఇందులో పాల్గొన్నారు. రైతులకు వ్యతిరేకంగా ఉన్న కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## 'మహిళా పక్షపాతిగా సీఎం జగన్ దేశానికే ఆదర్శం



అమరావతి: మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు ఇచ్చారని ఏపీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి అన్నారు. దేశంలో ఏ సీఎం ప్రోత్సహించని రీతిలో మహిళలను సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. పథకాలు, పదవుల్లోనూ మహిళలకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యతిచ్చారని ప్రశంసించారు. మహిళల పుట్టుకనే చంద్రబాబు అవహేళన చేశారన్న డిప్యూటీ సీఎం.. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాధాన్యతిచ్చారని ప్రశంసించారు. మహిళా పక్షపాతిగా సీఎం జగన్ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు.

## సుమారు 12వేల కోట్ల మేర కాపులకు లబ్ధి చేకూరింది: పేర్ని నాని

అమరావతి: ఇచ్చిన ప్రతిమాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని మంత్రి పేర్నినాని అన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా 59 లక్షల మందికిపైగా కాపులకు లబ్ధి పొందారని గుర్తుచేశారు. ఏపీ ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది 'వైఎస్సార్ కాపు నేస్తంవ పథకాన్ని అమలు చేసింది. అందులో



భాగంగా గురువారం అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,27,244 మంది పేద మహిళలకు రూ.490.86 కోట్ల ఆర్థిక సాయాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా లబ్ధిదారుల ఖతాల్లో డబ్బు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. సుమారు 12వేల కోట్ల మేర కాపులకు వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. కరోనా కష్టకాలంనూ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. చెప్పిన ప్రతిమాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారని పేర్నినాని పేర్కొన్నారు.

## వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోండి: సీఎస్



హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో తక్షణ చర్యలను యుద్ధ ప్రాతిపాదికతన చేపట్టాలని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ జిల్లా కలెక్టర్లు, ఎస్ పి లను ఆదేశించారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన 16 మంది కలెక్టర్లు, ఎసి పి లతో నిర్వహించిన టెలికాన్ఫరేన్సులో వరదల పరిస్థితిపై సమీక్షించారు. జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని, ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు గండ్లు పడకుండా చూసుకోవాలని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్తు సరఫరా, పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధవహించాలని తెలిపారు. అవసరమైన మేరకు ప్రభుత్వం అన్ని రకాల సహాయక సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ విషయమై ఆయా జిల్లా కలెక్టర్లు విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా తో సంప్రందించాలని తెలిపారు. డిజిపి మహేంద్ర రెడ్డి, నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ కమల్ దీప్, డిజి ఫైర్ సర్వీసెస్ ఎస్ కె జైన్, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, డిజాస్టర్ మేనేజ్ మెంట్ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమీషనర్ రఘునందన్ రావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ శ్రీ మురళీధర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలపై మంత్రి బొత్స సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్

మున్సిపల్ కమిషనర్లు అందరూ అందుబాటులో ఉండాలి

మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి: వర్షాలపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు అందరూ అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. వర్షాల దృష్ట్యా అన్ని చోట్ల కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల అనంతరం వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు.



# సంపాదకీయం

శుక్రవారం 23 జూలై 2021

## జేపీ, జేడీ..బాటలో ఆర్ఎస్

జెపీ .. జయప్రకాశ్ నారాయణ? జేడీగా అంతా పిలిచే లక్ష్మీనారాయణ.. ఆర్ఎస్.. ప్రవీణ్ కుమార్.. ఐఏఎస్, ఐపీఎస్ లను కాదనుకుని ఈ ముగ్గురు ఉన్నతాధికారులు తమ సర్వీసులను మధ్యలోనే వదిలేసి సేవాబాట పట్టారు. అఖిలభారత సర్వీసులో మరింత ఉన్నత హోదాకు ఎదిగే అవకాశం ఉన్నప్పటికీ వద్దనుకున్నారు. ముగ్గురి మధ్య ఒక సారూప్యం మాత్రం కనిపిస్తోంది. చిత్తశుద్ధి, అంకితభావంతో సేవ చేద్దామనుకున్నప్పటికీ నాయకుల ఒరవడి, ప్రభుత్వ విధానాలు స్వేచ్ఛ కల్పించకపోవడమే వారి రాజీనామాలకు కారణం. రెండు దశాబ్దాలకు పూర్వమే సర్వీసును విడిచిపెట్టి వచ్చేశారు జయప్రకాశ్ నారాయణ. లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి ముందుగా స్తానిక సంస్థల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించే పనిని మొదలు పెట్టారు. తర్వాత దానినే రాజకీయ పార్టీగా మార్చారు. సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మహారాష్ట్రలో పోలీసు అధికారిగా పదవీ విరమణ చేసి , రాజకీయాల బాట పట్టారు. తాజాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ, గురుకులాల సొసైటీ కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సైతం గవర్నమెంట్ సర్వీసు చాలించారు. కోట్లమంది కలలు కనే ఉద్యోగాలు , మరింత పెద్ద పోస్టులు కాదనుకోవడానికి కారణాలేమిటనేది ఒక ప్రశ్న. గవర్నమెంటు సర్వీసు విడిచిపెట్టిన తర్వాత అనుకున్న లక్ష్యాల దిశలో విజయం సాధిస్తున్నారా? అందుకు తగిన వాతావరణం ఉందా? అనేది మరో ప్రశ్న. ఈ ముగ్గురు అధికారుల ట్రాక్ రికార్డు పరిశీలిస్తే చాలా క్లీన్ గా కనిపిస్తుంది. అవినీతి మరకలు, ఆశ్రిత పక్ష పాతం వంటి ముద్ర పడలేదు. తాము పనిచేసిన రంగాల్లో రుజువర్తన నెలకొల్పేందుకు, తమకు అప్పగించిన పనిని నూటికి నూరుపాళ్లు సక్రమంగా నిర్వర్తించేందుకు ప్రయత్నించారు. అయినా అసంతృప్తి. దానికి ప్రదాన కారణం రాజకీయ బాసులే. అందుకే గవర్నమెంట్ సర్వీసులో ఉండి, తాము పెద్దగా సాధించేది ఉండదనే ఉద్దేశంతోనే బయటికి వచ్చేశారు. నిజానికి ఉన్నతాధికారులుగా ప్రజలకు వారు చాలా చేయవచ్చు. ప్రభుత్వ రూపంలో ఉండే నాయకులు స్వేచ్ఛ కల్పించినప్పుడే అది సాధ్యమవుతుంది. అది ప్రస్తుత ప్రభుత్వాల్లో కనిపించడం లేదు. అందుకే వారంతా తాము ఎంచుకున్న విధానంలో పబ్లిక్ లైఫ్ లో ఉండటానికే పదవులు విడిచిపెట్టేశారు. జయప్రకాశ్ నారాయణ విషయానికి వస్తే కలెక్టర్ గా, ప్రభుత్వ కార్యదర్శిగా, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక అధికారిగా అనేక బాధ్యతలు నిర్వర్తించారు. అన్నిచోట్ల తనదైన ముద్ర వేయగలిగారు. కానీ ప్రభుత్వ నిబంధనల సంకెళ్లు, రాజకీయ నాయకుల పెత్తనం సహించలేకపోవడం వల్లనే ఆయన రాజీనామా చేశారని సన్నిహితులు చెబుతుంటారు. రెండు దశాబ్దాల ప్రజాక్షేత్రంలో ఆశించిన మార్పులను మాత్రం ఇంతవరకూ ఆయన సాధించలేకపోయారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎంత పెద్ద హోదాలో ఉన్నప్పటికీ సర్దుకుపోవడమనేది ఒక నియమంగా మారిపోయింది. నిబంధనలకు విరుద్దంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తున్నా, నాయకుల ఆదేశాలు అడ్డగోలుగా ఉంటున్నా పెద్ద స్థాయి అధికారులు చూసీ చూడనట్లు పోవాలి. అప్పుడే వారికి కీలకమైన పోస్టులు దక్కుతాయి. లేకపోతే అప్రాధాన్య జాబితాలో చేరిపోతారు. నాయకులు దీర్ఘకాలిక లక్ష్యాలను పెట్టుకోకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని తమ అధికార సాధనకు అనువైన రీతిలో వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఫలితంగానే సెన్సిటివిటీ ఉన్న అధికారులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఉత్తమ స్తాయి పరిపాలన వ్యవస్థ లోపిస్తోంది. గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ సైతం అట్టడుగు వర్గాల పిల్లలలో మంచి స్ఫూర్తిని నింపగలిగారు. విద్యాభ్యాసం, పోటీవాతావరణంలో సమూల మార్పులు తేగలిగారు. కానీ ఇటీవల కొన్ని వివాదాలలో చిక్కుకున్నారు. ప్రభుత్వం నుంచి తగినంత మద్దతు లోపించింది. ఫలితంగానే ఆయన ప్రభుత్వ సర్వీసు నుంచి తప్పుకుంటున్నట్లు సమాచారం. అయితే ముగ్గురి నిర్ణయం వెనక ఒక నిజం మాత్రం ఆలోచింపచేస్తోంది. అంతిమంగా దేశం మారాలంటే రాజకీయాలు మారాలి. నాయకుల్లో మార్పు రావాలి. ప్రభుత్వ ఉద్యోగమూ ప్రజాజీవితమే అయినా ప్రజాప్రాతినిధ్య పదవులే విధాననిర్ణయకంగా ఉంటాయి. అప్పడే అవసరమైన సంస్కరణలకు, మార్పులకు వీలవుతుంది. అందుకు తామే రంగంలోకి దిగాలనే లక్ష్యంతోనే జేపీ, జేడీలు రాజీనామాలు చేశారు. ప్రవీణ్ కుమార్ మాటల్లోనూ అదే లక్ష్యం తొంగి చూస్తోంది. అయితే వారి సేవలను అందుకునేందుకు దేశరాజకీయ రంగం సిద్దంగా ఉందా? ప్రజలు సన్నద్ధులై ఉన్నారా? అంటే సందేహమే. లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థగా, సంస్కరణల చర్చా వేదికగా సక్సెస్ అయ్యింది. కానీ పార్టీగా ఫెయిల్ అయ్యింది. జేడీ లక్ష్మీనారాయణ వ్యక్తిగతంగా మంచి పేరుతెచ్చుకున్నారు. కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని స్వయం ఉపాధి, మహిళా చేతన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు. కానీ రాజకీయ నాయకుడిగా విజయం అందుకోలేకపోయారు. ప్రవీణ్ కుమార్ మహాత్మాఫూలే, అంబేద్కర్, కాన్షీరామ్ ల బాటలో పనిచేస్తానని చెబుతున్నారు. దళిత వర్గాల రాజకీయ లక్ష్యాల కోసం ఆయన సిద్దమవుతున్నారని అర్థమవుతోంది. ఇటువంటి అధికారులను ప్రజలు ఆహ్వానించి , ఆదరించినప్పుడే మరింతమంది పాలిటిక్స్ లోకి రావడానికి వీలవుతుంది. లేకపోతే ఉన్నత హోదాలు వదిలేసుకుని వచ్చినా ఫలితం కనిపించకపోతే పాలిటిక్స్ అన్నది వారసత్వాలకు, అవినీతి దందాలకు అడ్డాగానే మిగిలిపోతుంది. మార్పు కోసం ప్రయత్నించేవారిని మనసారా ఆశీర్వదించడం, గెలిపించడం ప్రజల చేతుల్లోనే ఉంది.

# కొండను తవ్వి ఎలుకను పట్టిన ఇన్ సైడర్ ఆరోపణలు

విజయవాడ, జూలై 22, (న్యూస్ పల్స్)పరిపాలనలో ఏకచ్ఛత్రాదిపత్యం. అడిగేవారు లేరు. పదికాలాల పాటు పునరధికారం వచ్చేలా హాయిగా అడ్మినిస్ట్రేషన్ చేసుకునేంత ప్రజాబలం ఉంది. లేనిపోని చికాకులు, తలపోట్లతో ఆంధ్రప్రదేశ్ సర్కారు అనవసర తగాదాలు తెచ్చిపెట్టుకుంటోంది. రాజకీయ నిర్ణయాలకు న్యాయబద్ధత కల్పించాలనే ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. స్పష్టమైన వైఖరితో ముందుకు వెళితే ఇబ్బందులేమీ ఉండవు. తిమ్మినిబమ్మి చేయాలనుకునే యత్నాల వల్ల పదే పదే న్యాయస్థానాల్లో బోల్తా పడుతున్నారు. ఇదొక రకంగా న్యాయస్థానాలకు, సర్కారుకు మధ్య అగాధంగా మారుతోంది. కోట్ల రూపాయలు పోసి ప్రయివేటు న్యాయవాదులను పెట్టుకున్నా ఫలితం లభించడం లేదు. తాజాగా అమరావతి భూములలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అంశంపై సుప్రీంకోర్టు కూడా పిటిషన్ కొట్టేసింది. హైకోర్టు తీర్పుతోనే ఆగిపోయి ఉంటే ప్రభుత్వానికి హుందాగా ఉండేది. ఇది పెద్దగా రాష్ట్ర ప్రయోజనాలతో ముడిపడిన అంశం కాదు. ప్రయివేటు వ్యక్తుల మధ్య జరిగిన లావాదేవీలు దీనిపై ప్రభుత్వం పంతం పట్టడం సమయం వృథా. అయినా పట్టుదలకు పోయి, సర్వోన్నత న్యాయస్థానంలోనూ ఎదురుదెబ్బ తినడం నిత్యం అలవాటుగా మారిపోయింది. అమరావతిలో రాజధాని ఏర్పాటుపై ముందస్తు సమాచారంతో నేతలు, రియల్ ఎస్టేట్ వాళ్లు భూములను కొనుగోలు చేశారనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే ఏ స్థాయిలో జరిగిందనే దానిని ఎవరూ నిర్ధరించలేకపోతున్నారు. రాజధాని ఆ ప్రాంతంలో వస్తోందని తెలియకుండా అమ్మేశారనే వాదన అర్ధ సత్యం. ఎకరా పదిలక్షల రూపాయల విలువ చేసే భూమి, కోటి నుంచి రెండు కోట్ల రూపాయల వరకూ పలకడంతో స్తానిక రైతులు అమ్ముకోవడానికి సుముఖత చూపించారు. ఆ తర్వాత కాలంలో అవే భూములు ఎకరా అయిదుకోట్ల రూపాయల వరకూ కూడా పలికాయి. ఇది వాస్తవం. అయితే అమ్మినవాళ్లు, కొనుగోలు చేసిన వాళ్ల మధ్య జరిగిన వ్యవహారం ఇది. ఎవరూ పెద్దగా ఫిర్యాదులు చేయలేదు. రాజధాని రావడంతోనే అంత రేటు పెట్టి కొంటున్నారనేది రైతులకు తెలుసు. అందువల్లనే ఫిర్యాదులు లేవు. ప్రభుత్వమే వకాల్తా పుచ్చుకుని రైతులు నష్టపోయారంటూ వ్యాజ్యం దాఖలు చేసి, పోరాటం సాగించింది. అయితే బాధిత పార్టీలుగా చెబుతున్న అమ్మకం దారుల నుంచి సర్కారుకు మద్దతు కొరవడింది. దీంతో ఈ కేసులకు తగిన సాక్ష్యాధారాలు సేకరించడంలో ప్రభుత్వం విఫలమైంది. హైకోర్టు తీర్పుతోనే ఇది స్పష్టంగా తేలిపోయింది. అయినా పోలీసు కేసులు, రెవిన్యూ కేసులు నిలబడతాయనే ఉద్దేశంతోనే న్యాయపోరాటం చేశారు. నిజానికి ప్రజలు స్పందించనపుడు సర్కారు ఏం చేసినా ప్రయోజనం ఉండదు. అసాధారణ ధరలకు పెరిగిన భూముల అమ్మకం అనేది బ్లాక్ మార్కెటింగ్ వ్యవహారం లాంటిదే. ఇప్పటికీ వరకట్న దురాచారం దేశంలో కొనసాగుతోంది. చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరం. అయినా ఇచ్చేవాడు, పుచ్చుకునే వాడు పరస్పరం అంగీకారంతో సంబంధాన్ని నెలకొల్పుకోవడంతో చట్టం తెల్లబోతోంది. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు కూడా అదే తంతుగా సాగుతుంటాయి. కొనుగోళ్లలో ఎక్కువ మొత్తం బ్లాక్ మనీ రూపంలో ఉంటుంది. అందువల్ల ఎవరికి వారు గప్ చుప్ అన్నట్లుగా ఉంటారు. అమరావతిలో కూడా సాగింది అదే. కోట్లలో సొమ్మును చూడని రైతాంగం ఒక్కసారిగా వచ్చిన సొమ్మును తమ అదృష్టంగా భావించి విక్రయాలు జరిపారు. వచ్చిన దానితో సంతృప్తి పడ్డారు. రైతుల్లో ఉండే కట్టుబాటు కారణంగా ఆ తర్వాత కాలంలో భూములు మరింత విలువ పెరిగినా ఫిర్యాదులు లేవు. దీనిని ప్రభుత్వం పెద్ద వ్యవహారంగా తీసుకోవడానికి ప్రధాన కారణం రాజకీయమే. అమరావతిని విభజించి మూడురాజధానులు చేయాలని వైసీపీ సర్కారు నిర్ణయించింది. దీనికి సాంకేతికమైన సాకులు వెదుకుతోంది. నిజానికి మూడు రాజధానుల నిర్ణయానికి, అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్ కు లింకు పెట్టుకోవాల్సిన అవసరమే లేదు. తమ విధానపరమైన నిర్ణయాన్ని నిర్భయంగా అమలు చేసుకోవచ్చు. ఆమేరకు తగిన ప్రాతిపదిక సిద్దం చేసుకుంటే సరిపోతుంది. ఇప్పటికే అమరావతిపై ముందుకు అడుగు పడదని తెలియడంతో అక్కడ భూముల విలువలు పడిపోయాయి. దీంతో న్యాయపోరాటం చేస్తున్న ప్రభుత్వంపై స్తానికుల్లో వ్యతిరేకత నెలకొంటోంది. సానుకూలత రావడం లేదు. రైతులు నష్టపోయారంటున్న ప్రభుత్వానికి అదే రైతుల నుంచి సపోర్టు దొరకడం లేదు. ప్రాంతీయంగా బ్యాలెన్స్ చేయడానికి మూడు రాజధానులు చేయాలనుకున్న సర్కారు, సాధ్యమైనంత తొందరగా దానిని అమలులోకి తేవడానికి ప్రయత్నించాలి.

లేకపోతే త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా ఉంటుంది. న్యాయపరంగా చిక్కులు ఉంటే అమరావతిపై కేంద్రం నుంచి సానుకూలత తెచ్చుకోవాలి. ముందుగా ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని విశాఖకు మార్చడం ద్వారా పాలనను మార్చుకోవచ్చు. దానికి ఎవరూ అభ్యంతరం పెట్టే అవకాశం ఉండదు. కర్నూలు కు హైకోర్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం, హై కోర్టు నుంచి అనుమతులు తెచ్చుకుంటే సరిపోతుంది. అందుకు అవసరమైన ప్రతిపాదనలు, సౌలభ్యాలతో సిద్ధం కావాలి. విధానపరమైన నిర్ణయాల అమలును పక్కనపెట్టి న్యాయపోరాటాలు చేయడం వల్ల ప్రయోజనం శూన్యం. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో నిరంతర భంగపాటును చూసిన తర్వాత కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాన్ని చిన్న చూపు చూస్తుంది. అందుకే పోలీసు కేసులను నమ్ముకుంటూ పాత విషయాలను తిరగదోడటం కంటే పక్కా సమాచారంతో రంగంలోకి దిగినప్పుడే మేలు చేకూరుతుంది. అందుకు ప్రజల నుంచి మద్దతు సమీకరించుకోవాలి. లేకపోతే సుప్రీం కోర్టు తీర్పులవంటి ఎదురుదెబ్బలు మళ్లీ మళ్లీ తగులుతుంటాయి.

# నీటిలోనే సంగమేశ్వరుడు



కర్నూలు, జూలై 22, (న్యూస్ పల్స్)జూరాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో శ్రీశైలం జలాశయానికి భారీ స్థాయిలో వరద ప్రవాహం పెరుగుతోంది. దీంతో కృష్ణా జలాలు శ్రీశైలం రిజర్వాయర్ లోకి భారీగా వస్తున్నాయి. దీంతో శ్రీశైలం డ్యామ్ లో క్రమంగా నీటిమట్టం పెరుగుతూ రేడీఎల్ క్రస్ట్ గేట్లను తాకాయి. నిన్న ఏకంగా ఆరు టీఎంసీలు వరదనీరు చేరింది. మరోవైపు కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వర క్షేత్రంకృష్ణా జలాలు చుట్టేయడంతో.. ఆలయం గంగమ్మ ఒడిలోకి చేరుతోంది. ఆత్మకూరు పట్టణానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నదిలో సంగమేశ్వరం ఉంది. ఏకంగా ఇక్కడ ఏడునదులు కలిసే ప్రదేశం. కాబట్టి ఈ ప్రాంతాన్ని సప్తనదుల సంగమం అంటారు. ఏడు నదులు కలిసే చోట ఆలయమే సంగమేశ్వర దేవాలయం ఏడాదిలో 8 నెలలపాటు నీటిలో ఉండి కేవలం 4 నెలలు భక్తులకు దర్శనభాగ్యం కలిగించే ఆలయం. వేలసంవత్సరాల చరిత్ర ఉన్న పవిత్రస్థలం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయమిచ్చిన ప్రాంతం ఈ ఆలయం. పాండవులు వనవాసంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా ఉంది. భూమిమీద ఎక్కడ.. ఏ శివాలయానికి వెళ్లినా శివలింగం రాతితో కనిపిస్తుంది. కానీ ఇక్కడ మాత్రం శివలింగం వేపకొమ్మతో ఉంటుంది. పాండవులు వనవాసంలో పూజ చేసుకోవడానికి వేపచెట్టు కొమ్మని ఇక్కడ ప్రతిష్టించి పూజలు చేసినట్లు పురాణాల్లో పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకూ ఆ వేప శివలింగం ఇక్కడ అలాగే ఉంది. కర్నూలు జిల్లాలో వెలసిన సప్త నదుల సంగమేశ్వరుడిని గంగమ్మ తాకి పరశించిపోతోంది. కొత్తపల్లి మండలంలో వెలసిన సప్త నదుల సంగమేశ్వర ఆలయానికి కృష్ణా జలాలు చుట్టు ముట్టాయి. దీంతో గంగమ్మ పతిదేవుడైన సంగమేశ్వరుడిని తాకి పరశించిపోతోంది. శ్రీశైలం జలాశయానికి భారిగా వరద నీరు చేరుకోవడంతో ఆలయ గర్భాలయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో సంగమేశ్వరుడు గంగమ్మ ఒడిలోకి జారుకుంటున్న అపురూప దృశ్యం కనులవిందు చేస్తోంది. మరోపక్క పతిని తాకిని గంగమ్మ పరవశం పొందుతోంది. ఈ సతీపతుల సంగమానికి ఆలయ పురోహితుడు వేపదార శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అపురూపమైన అద్భుతమైన దృశ్యాన్ని చూసేందుకు ఈ సప్తనదుల సంగమేశ్వరుడిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. సతీపతుల సంగమ మనోహర దృశ్యాన్ని కన్నులారా వీక్షిస్తు ఆనందం పొందుతున్నారు. కాగా సంగమేశ్వరుడు ప్రతి ఏడాది ఎనిమిది నెలలు పాటు నీటమునిగి కేవలం నాలుగు నెలలు మాత్రమే భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తుంటాడు. జూరాల నుంచి వరద నీరు చేరుతుండడంతో కర్నూల్ జిల్లాలోని చారిత్రిక ఆలయం సప్తనదుల సంగమేశ్వరుడి ఆలయం నీటమునుగుతుంది. ఎగువ నుంచి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు రావడంతో సంగమేశ్వరుడు గంగమ్మ ఒడిలోకి జారుకుంటున్న అపురూప దృశ్యం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నట్లుగా ఉంటుంది.

# 2024 నాటికి సీనియర్లకు టాటా

విజయవాడ, జూలై 22, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కు వచ్చే ఎన్నికలు చావో రేవో కానున్నాయి. అందుకే వచ్చే ఎన్నికలకు సైన్యాన్ని ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పాత నేతలకు చెక్ పెట్టేందుకు డిసైడ్ అయిపోయారు. గతంలో వైసీపీ నుంచి వచ్చిన వారిని కూడా చంద్రబాబు పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నారు. గెలుపు సంగతి పక్కన పెట్టి పార్టీకి అంకిత భావంతో పనిచేసే వారిని, యువకులకు టిక్కెట్లు ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయిపోయారు. ఈ మేరకు నేతలకు పలు నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జిలను నియమించి సంకేతాలను పంపినట్లయింది. అధికారంలో ఉన్నప్పుడు తన వెంట నడిచిన వారిలో అనేక మందిని పక్కకు తప్పించాలనుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో వీరు పార్టీ విజయం కోసం పనిచేస్తే పదవులు ఇస్తామని చెబుతున్నారు. కొంతకాలంగా ఆ నియోజకవర్గాల్లో గెలుస్తూ, ఓడుతూ పాతుకుపోయిన నేతలకు పాతర వేయాలని చంద్రబాబు నిశ్చయించుకున్నారు. నారా లోకేష్ నాయకత్వానికి భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే కొత్త వారు, యువకులు అయితే బెటరని చంద్రబాబు భావిస్తున్నారు. పార్టీని దూకుడుతో నడిపించాలన్నా యువకులే ముఖ్యమని నమ్మి ఇప్పటికే కొందరిని నియమించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం టీడీపీ ఇన్ ఛార్జిగా ఎరిక్సన్ బాబును నియమించారు. అక్కడ పాలపర్తి డేవిడ్ రాజు వైసీపీ నుంచి టీడీపీలో చేరతానని బహిరంగంగా ప్రకటించినా చంద్రబాబు లైట్ గా తీసుకున్నారు. సాధారణంగా కండువాలు కప్పేందుకు ఉత్సాహపడే చంద్రబాబు పాలపర్తి డేవిడ్ రాజు విషయంలో ఆ పని చేయలేక పోయారు. అలాగే తిరువూరు నియోజకవర్గంలోనూ సీనియర్ నేత నల్లగట్ల స్వామిదాసును పక్కన పెట్టారు. కొత్తగా ఎన్ఆర్ఐకి ఇన్ ఛార్జి పదవి ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంలో కూడా టీడీపీ నేతలు ఊహించని

వారికి చంద్రబాబు ఇన్ ఛార్జి పదవి ఇచ్చి అందరినీ ఆశ్చర్యపర్చారు. ఇక సీనియర్ నేతల స్థానంలో వారి వారసులకు టిక్కెట్లు ఇవ్వాలన్నది చంద్రబాబు ఆలోచన. ఉదాహరణకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత ఆరుసార్ల నుంచి వరసగా సర్వేపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలవుతున్నారు. ఆయన స్థానంలో కుమారుడు రాజగోపాల్ రెడ్డిని పోటీకి దింపితే కొంత సానుకూల వాతావరణం ఉంటుందన్నది చంద్రబాబు అంచనా. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో పనిచేసుకోవాలంటూ చంద్రబాబు నుంచి కొందరు యువనేతలకు సంకేతాలు అందినట్లు చెబుతున్నారు. సీనియర్ నేతలకు అధికారంలోకి వస్తే పదవులు తప్ప టిక్కెట్లు లేవని చంద్రబాబు నిర్మొహమాటంగా చెప్పదలచుకున్నారు.

# ఆల్ ఈజ్ వెల్ లేదా

గుంటూరు, జూలై 22, (న్యూస్ పల్స్)ప్రజాస్వామ్య దేశంలో న్యాయస్థానాల నిర్ణయమే ఫైనల్. తుది తీర్పునకు అందరూ లోబడి ఉండాల్సిందే. రాజధాని అమరావతి భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో జగన్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇప్పుడు రాజధాని అమరావతి భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదన్నది సుప్రీం తీర్పు. సుప్రీం కు లభించిన ఆధారాలు, సాక్ష్యాలు, డాక్యుమెంట్లను బట్టి ఆ తీర్పు ఇచ్చి ఉండవచ్చు. ఇందులో ఎవరినీ తప్పు పట్టాల్సిన పనిలేదు. కానీ రాజధాని భూముల్లో అవినీతి జరగలేదని, ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని అనుకోవడం భ్రమే అవుతుంది. ఎందుకంటే శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకూ ఏ ఒక్కరినీ కదిపినా రాజధాని అమరావతి భూములు కొందరికే పరిమితమ య్యాయన్న విషయంఅందరికీ తెలిసిందే. గుంటూరు ? విజయవాడ మధ్య అనేక ప్రాంతాలు న్నప్పటికీ మారు మూల ప్రాంతానికి తీసుకెళ్లి రాజధానిని నిర్ణయించారంటే అక్కడే పాలకుల ఆలోచన అర్థం అవుతుంది. సుప్రీంకోర్టు తీర్పు వైసీపీకి బహిరంగంగా చెంపపెట్టు కావచ్చు. తెలుగుదేశం పార్టీది విజయం కావచ్చు. కానీ ఇది తాత్కాలికమేనని చెప్పక తప్పదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనేవి ఉంటాయి. ఫైనల్ గా ఎవరిది తప్పు అని నిర్ణయించాల్సింది ప్రజలే. ఇప్పటికే అనేక కేసుల్లో జగన్ ప్రభుత్వానికి న్యాయస్థానాల్లో ఎదురుదెబ్బలు తగిలాయి. కానీ వాటిలో సింహ భాగం కేసుల్లో ప్రజలు జగన్ వైపే ఉన్నారన్నది మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చూసిన వారెవరికైనా అర్థమవుతుంది. ఇప్పుడు రాజధాని అమరావతి విషయంలోనూ లొసుగులు లేవని సుప్రీంకోర్టు తీర్పు చెప్పగానే వినడానికి ప్రజలచెవుల్లోపూవులులేవు. అంత పిచ్చోళ్లుకారు. అక్కడ భూములు కొనుక్కోవడం చట్టబద్ధమే అయినా ఎవరెవరు నేతలు, పాలకుల అనుయాయులు లబ్ది పొందారన్నది అందరికీ ఎరుకే. అమరావతి లో తమకు భూము లు లేవనిఏఒక్కనేత చెప్పలేరు. న్యాయస్థానాలు ఎప్పుడు సాక్ష్యాధారాలకే ప్రాధాన్యత ఇచ్చి తీర్పులు చెబుతాయి. కాని కళ్లముందు జరిగిన దానిని ప్రజలు మర్చిపోరు. దీంతో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు రాజధాని విషయంలో తీర్పు చెప్పినా విపక్షాలకు తాత్కాలిక ఆనందమే. జగన్ మాత్రం ఏది జరిగినా మన మంచికేనని భావిస్తున్నారు. మరి జగన్ అంచనాయే కరెక్టయితే? ఈ తీర్పులు కూడా చంద్రబాబుకు చెడే చేస్తాయని చెప్పక తప్పదు.

## కొత్త సోయగాలతో నల్లమల్ల

కర్నూలు, జూలై 22, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లాలో కొన్ని రోజుల నుంచి కురుస్తున్న చిరుజల్లులతో నల్లమల అడవులు కొత్త అందాలను సంతరించుకున్నాయి. ప్రకృతి ప్రేమికులను అందాలతో కట్టిపడేస్తున్నాయి. కాశ్మీర్, ఊటీ లాంటి ప్రదేశాలను మైమరిపిస్తున్నాయి. తాజా వాతావరణంతో నల్లమల గుండా ప్రయాణించేందుకు పర్యాటకులు అత్యంత ఆసక్తి చూపుతున్నారు. కొందరైతే మరీ పని గట్టుకు వెళ్ళి అందాలను తనివితీరా ఆస్వాదిస్తున్నారు. జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు అయిన నల్లమలలో ప్రయాణానికి ప్రకృతి ప్రేమికులు మిక్కిలి మక్కువ చూపిస్తున్నారు. కర్నూల్ నుంచి గుంటూరుకు వెళ్ళే రహదారిలో ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు 60 కిలోమీటర్లు, నంద్యాల నుంచి గిద్దలూరు వరకు సుమారు 50 కిలోమీటర్లు నల్లమల అడవుల గుండా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ ప్రయాణమే అటు ప్రకృతి ప్రేమికులకు పర్యాటకులకు కొత్త అనుభూతిని నింపుతోంది. మరోపక్క నల్లమల్ల సమీప ప్రాంతాల్లో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నాయి. శ్రీశైలం, మహానంది, అహోబిలం, సంగమేశ్వరం, కొలనుభారతి, నవనందులు, గుండ్ల బ్రహ్మేశ్వరం, ఓంకారం ఇలా పుణ్య క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వచ్చిన వారంతా ఈ నల్లమల గుండానే ప్రయాణించాల్సి ఉంటుంది. దీంతో ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అనుభవిస్తూ మరిచిపోలేని అనుభూతికి లోనవుతున్నారు పర్యాటకులు. నల్లమల అందాలను మరింత మంది వీక్షించే లా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు

## డ్రాగన్ ఫ్రూట్ కు ఫుల్ డిమాండ్

విజయనగరం, జూలై 22, (న్యూస్ పల్స్)దేశాల్లో సంపన్నులు తినే డ్రాగన్ ఫ్రూట్స్ మన ప్రాంతంలో కనిపించవు. అలాంటి అరుదైన పంటను బొండపల్లి, డెంకాడ, లక్కవరపుకోట మండలాల్లో ఔత్సా హిక రైతులు సాగుచేస్తున్నారు. అధిక ఆదాయం ఆర్జిస్తున్నారు. సంప్రదాయ పంటలకు భిన్నంగా యువ రైతులు పండ్ల తోట లు సాగుచేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉద్యానవన శాఖ అధికారుల సలహాలతో ముందుకు సాగుతున్నారు. అధిక దిగుబడులు వస్తుండడంతో సంతోసపడుతున్నారు. మన ప్రాంతంలో విస్తారంగా సాగుచేయవచ్చని చెబుతున్నారు. డ్రాగన్‌ఫ్రూట్స్ మొక్కల సాగుకు అన్ని రకాల నేలలు అనుకూలం. మంచి సేంద్రియ కర్బనంతో కూడిన ఇసుక నేలలు మరింత శ్రేష్టం. ఈ పంటను అధికంగా వియత్నాం, థాయ్‌లాండ్, ఇజ్రాయిల్, శ్రీలంక వంటి విదేశాల్లో పండిస్తున్నారు. ఈ పంటకు నీటి అవసరం చాలా తక్కువ. పూత, కాయ సమయాల్లో 3?4 తడులు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. ఈ పంట పండించుటకు, మొక్కల ఎదుగుదలకు ఊతం అనేది అతి ప్రధానమైనది. సిమెంట్/కాంక్రీట్ స్తంభాలను ఎకరానికి 500 వరకు అవసరమవుతాయి. ప్రతీ స్తంభానికి నాలుగు వైపులా నాలుగు మొక్కలను నాటాలి. స్తంభానికి పైన టైర్/ఇనుప చక్రం ఉంచాలి. ఇవి మొక్క నుంచి వచ్చిన కొమ్మలు విరిగిపోకుండా, జారిపోకుండా ఊతం అందిస్తుంది. ఎకరానికి సుమారుగా 2, 000 మొక్కలు నాటాలి. ఈ పంట ఒకసారి నాటితే 20 సంవత్సరాల వరకు దిగుబడిని ఇస్తుంది. స్తంభానికి నలు దిక్కులా 2 అడుగుల పొడవు, వెడల్పు, 1 అడుగు లోతు గుంతలు తవ్వాలి. గుంతకు 25 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి వేసి మొక్కలు నాటాలి. నేలను బట్టి, సాగు చేసిన రకాలను బట్టి తడులను ఇవ్వాలి. నీరు ఎక్కువైతే మొక్కలు చనిపోయే ప్రమాదం ఉంది. సంవత్సరంలో రెండు సార్లు పశువుల ఎరువు వేసి సూక్ష్మ పోషకాల మిశ్రమా న్ని పిచికారీ చేయాలి. సాధారణంగా డ్రాగన్ మొక్కలు తొలికాపు వచ్చేందుకు రెండు నుంచి మూడు సంవత్సరాల సమయం పడుతుంది. డ్రాగన్‌ఫ్రూట్ పూత, కాయ సీజన్ జూన్ నుంచి అక్టోబర్ నెల వరకు ఉంటుంది. పంట పొలంలో విద్యుత్ లైట్లను అమర్చితే వేసవిలో కూడా పంటను పొందవచ్చు. డ్రాగన్ సాగుకు ఎకరానికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఎకరాకు దిగుబడి 6?8 టన్నుల వరకు వస్తుంది. ప్రస్తుత మార్కెట్‌లో డ్రాగన్‌ఫ్రూట్ కేజీ ధర రూ.150?200 వరకు పలుకుతోంది.

## ఈ నెల 23న మరోక అల్పపీడనం

### వాతావరణ కేంద్రం వెల్లడి

అమరావతి వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఈ నెల 23న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని..మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని సూచించింది. అల్పపీడనం కారణంగా కృష్ణా..ఉభయగోదావరి. విశాఖ..విజయనగరం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

# ఆళ్లకు ఇక చాన్స్ లేదట..

గుంటూరు, జూలై 22, (న్యూస్ పల్స్)జగన్ మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చిన నేతలకే ఇప్పుడు దిక్కూ దివాణం లేని పరిస్థితి. గత ఎన్నికలకు ముందు ప్రచారంలో ఒక్క గుంటూరు జిల్లా నుంచే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డితో పాటు చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ను మంత్రులను చేసి కేబినెట్లో తన పక్కన కూర్చోపెట్టుకుంటానని చెప్పారు. ఆళ్ల రామకృష్ణా రెడ్డి వరుసగా రెండు సార్లు మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచారు. మర్రి రాజశేఖర్‌కు గత ఎన్నికల్లో సీటు ఇవ్వలేదు. ఇక ఇప్పుడు ఈ ఇద్దరిని మంత్రులను చేయాలంటే మర్రి రాజశేఖర్‌కు ముందుగా ఎమ్మెల్సీ ఇవ్వాలి. ఆ తర్వాత మంత్రి పదవి ఇవ్వాలి? ఇక ఆళ్ల ఎలాగూ ఎమ్మెల్యే కాబట్టి ఆయన్ను తీసుకోవాలనుకుంటే నేరుగా మంత్రిని చేసేయొచ్చు. సీటు త్యాగం చేసినందుకు మర్రికి, లోకేష్‌ను ఓడిస్తే ఆళ్లకు మంత్రి పదవులు ఇస్తానని జగన్ చెప్పారు.అయితే ఇప్పుడు మర్రికి మంత్రి పదవి విషయంలో వాతావరణం అంతా సైలెంట్‌గా ఉంది. మర్రిని కాదని రెడ్డి వర్గానికే చెందిన ఆళ్ల రామకృష్ణా రెడ్డిని కేబినెట్ లోకి తీసుకుంటే అది తీవ్ర వ్యతిరేకతకు కారణమవుతుంది. లోకేష్‌ను ఓడిస్తే ఆళ్లను ఖచ్చితంగా మంత్రిని చేస్తానని జగన్ చెప్పారు. జగన్ ఎన్నికలకు ముందు ఆళ్లను మంత్రిని చేస్తానని చెప్పారే కాని.. ఎన్నికలు అయిన వెంటనే ఆయనకు ఏదో డౌట్ వచ్చినట్లు ఉంది. అందుకే ఆయన్ను సీఆర్డీయే చైర్మన్‌గా నియమించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆయన్ను ఏదోలా ముప్పుతిప్పలు పెడుతూ వచ్చారు. నాటి ప్రభుత్వ లోపాలపై కేసులు వేశారు. అన్నింటికి మించి ఇక్కడ పోటీ చేసిన బాబు తనయుడు లోకేష్‌నే ఓడించారు.అయితే ఇప్పుడు జగన్ మాత్రం ఆళ్ల రామకృష్ణా రెడ్డికి ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వరనే అంటున్నారు.

కేబినెట్లో నలుగురు రెడ్డి మంత్రులు ఉన్నారు. వీరిని మారిస్తే మళ్లీ సీమ, ప్రకాశం ,నెల్లూరు జిల్లాల నుంచే పలువురు రెడ్డి నేతలు రేసులో ఉన్నారు. ఒకవేళ గుంటూరు జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలనుకున్నా నాలుగు సార్లు గెలిచిన పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఉన్నారు. నరసారావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూడా వరుసగా రెండు సార్లు ఘనవిజయం సాధించారు. ఇక రాజధాని ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఆళ్లపై సొంత పార్టీ కేడర్‌లోనే కాకుండా.. నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది.ఏదోలా మంత్రి పదవి దక్కించుకుని ? ఈ రెండేళ్లు కొన్ని అభివృద్ధి పనులు అయినా చేయాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆశతో ఉన్నారు. అయితే జగన్ మాత్రం జిల్లాలో ఉన్న సమీకరణల నేపథ్యంలో ఆళ్లకు మంత్రి పదవి మాత్రం ఇవ్వరనే పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. అందుకే జగన్ ఆయనకు ముందుగానే సీఆర్డీయే చైర్మన్ పదవి కట్టబెట్టేశారని టాక్ ?

# 24న డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

### నలుగురు మంత్రులు జిల్లాకు రాక

నెల్లూరు రైతుల ప్రయోజనాలు ఆశించి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల వ్యయంతో, కావలిలో మండల ప్రజాపరిషత్ వెనుక నిర్మించిన డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ను ఈ నెల 24 వతేది రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , బాలినేని శ్రీనివాసులురెడ్డి , మేకపాటి గౌతమరెడ్డి , పీ అనీల్ కుమార్ యాదవ్ , కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవానికి నోచుకోబోతుంది . వ్యవసాయ , మత్స్య , పశుసంవర్ధక అనుబంధశాఖల సమగ్ర సమన్వయ ల్యాబరేటరీ ఇది . రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇలాంటి ల్యాబులు 70 నిర్మించింది . నెల్లూరు జిల్లాలో 8 ల్యాబుల్ని ప్రభుత్వం నిర్మిస్తుంది . అయితే కావలిలో నిర్మించిన ఈ ల్యాబ్ సౌకర్యాలు మాత్రం జిల్లాలో మరెక్కడా లేవు . వ్యవసాయ , పశుసంవర్ధక , మత్స్య శాఖలు ఒకే చోట కలిసివుండే ల్యాబ్ ఇదే . అదే దీని ప్రత్యేకత . కావలిలో ప్రారంభించబోయే డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు అందించబోయే సేవలను గురించి కావలి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే కన్నయ్య తెలియజేసిన వివరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు , ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ రాష్ట్రవ్యాప్తంగా నిర్మించడం జరిగిందన్నారు . గతంలో రాష్ట్రంలో కేవలం 3 ల్యాబులు మాత్రమే వుండేవని , ఇప్పుడు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, రైతుల సౌకర్యార్థం వారికి మేలుచేసే ఉద్దేశ్యంతో 70 ల్యాబులు నిర్మింస్తుందన్నారు . కావలిలో నిర్మించిన ఈ ల్యాబ్ భవనంలో క్రింది అంతస్తులో వ్యవసాయశాఖకు సంబంధించిన ల్యాబ్ ఉంటుందని , పై అంతస్తులో పశుసంవర్ధక మరియు మత్య శాఖలకు సంబంధించిన ల్యాబ్స్ ఉంటాయన్నారు . వ్యవసాయశాఖ ల్యాబ్ లో ఇద్దరు అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ అధికారులు వుంటారని , ఒక అగ్రికల్చర్ ఆఫీసర్ ( ఏ ఓ ) టెక్నీకల్ గైడెన్స్ కోసం ఉంటారన్నారు .తమ ల్యాబులో మండల వ్యవసాయ అధికారులు పంపిన విత్తనాలు , ఎరువుల నమూనాల్ని విశ్లేషించడం జరుగుతుందన్నారు . వ్యవసాయశాఖ అధికారులు తీసిన శాంపిల్స్ కోడింగ్ సెంటర్లకు పంపిస్తామన్నారు . రాష్టంలో రీజినల్ డీకోడింగ్ సెంటర్లు విశాఖపట్నం , గుంటూరు , తిరుపతి లలో ఉన్నాయన్నారు . డీకోడింగ్ సెంటర్లకు పంపిన శాంపిల్స్ ను వాళ్ళు డీకోడ్ చేసి రాష్ట్రంలో ఉన్న 70 ల్యాబులలో ఏదో ఒకదానికి పరీక్షల నిమిత్తం పంపుతారని తెలిపారు . శాంపిల్స్ పరీక్షలు అంతా గోప్యంగా జరుగుతాయన్నారు . రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు , ఎరువులు నేరుగా ల్యాబ్ కు తెచ్చి పరీక్షించుకోవచ్చన్నారు . ఈ పరీక్షలన్నీ ఉచితంగా చేస్తామన్నారు . అయితే రైతు తాము కొనుగోలు చేసిన రసీదు ల్యాబ్ అధికారులకు అందజేయాలన్నారు . నియోజకవర్గం స్థాయిలో పర్యవేక్షణకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వుంటారని , జిల్లా స్థాయిలో జాయింట్ డైరెక్టర్ ఉంటారన్నారు.అలాగే మత్స్య శాఖ అధికారులను ఆక్వా కల్చర్ కు సంబంధించిన శాంపిల్స్ పరీక్షలు చేయించుకోవచ్చునని , ఆక్వాలో తలెత్తే సమస్యలు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకొనే సదుపాయం ఉందన్నారు . పశుసంవర్ధక శాఖ ల్యాబులో పశువుల పేడ , పశువుల రక్త పరీక్షలు చేస్తారన్నారు . ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకోరి నిర్మించిన డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లో ఉన్న అన్ని సౌకర్యాలు రైతులు వినియోగించుకోవాలని ఏడీ కన్నయ్య రైతుల్ని కోరారు.

# భయాందోళనలలో ముంపు గ్రామ ప్రజలు

రాజమండ్రి జూలై 22, (న్యూస్ పల్స్)పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు భయంతో వణికిపోతున్నారు. దేవిపట్నం మండలం లోని పోలవరం ముంపు ప్రాంత గ్రామ ప్రజలు భయంతో స్వచ్ఛందంగా ఖాళీ చేసి వెళ్తున్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వసితులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ , భూమికి భూమి చెట్టుకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన వారు తమ వైపు చూడడానికి కూడా రావట్లేదని ముంపు ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేపు పోలవరం కాపర్ డ్యామ్ మూసివేయడంతో గోదావరి వరద నీరు తమ గ్రామాల్లో చేరుకుంటుందని తమకు ఇటువంటి సదుపాయాలు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో తమ నివాసాలను వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు తమ గృహాలను వదిలి పూర్తికాని కాలనీ తరలి వెళ్లాలని చెబుతున్నారని పునరావాస కేంద్రాలలో సదుపాయా లు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని సరైన కరెంట్ డ్రైనేజ్ మరియు రోడ్డు సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాము అని అన్నారు. దేవీపట్నం మండలంలో సుమారు 35 గ్రామాలు, మరియు గండి పోచమ్మ ఆలయం కూడా పూర్తిగా జలమయం కావడంతో దేవాలయం లో దర్శనాలు కూడా అధికారులు పూర్తిగా నిలిపి వేయడం జరిగింది.పోలవరం ముంపు ప్రాంతాలైన కొండమొదలు పంచాయతీలో 12 గ్రామానికి ప్రజలు, తమ గ్రామాల చుటు గోదావరి వరద నీరు చేరటంతో భయపడి కొంతమంది స్వచ్ఛందంగా తమ నివాసాలను ఖాళీ చేశారని మిగిలిన గ్రామ ప్రజలు కొండ పై నివసించేందుకు పాకాలను ఏర్పాటు చేసుకున్నారు. తమకు అన్యాయం జరిగిందని నాణ్యతలేని కాలనీ గృహాలకు వెళ్ళమని

అధికారులు చెబుతున్నారని ఏమి సదుపాయం లేని చోట పిల్లలతో ఎలా నివసించాలని పలుమార్లు అధికారులు చుట్టు మరియు రంపచోడవరం పి ఓ కార్యాలయానికి పలుమార్లు కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు , అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఇకనైనా అధికారులు గాని సీఎం జగన్ తగిన న్యాయం చేయాలని ప్రభుత్వం ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు భూమికి భూమి నష్ట పరిహా రం ఇప్పించ వలసిందిగా దేవీపట్నం మండల ముంపు ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు

### స్పందించిన కొణిదెల సర్పంచ్ కొంగర నవీన్

నందికొట్కూరు జులై 22 నందికొట్కూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిదేల నందు గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎగువ ప్రాంతంలోని పంట పొలాల నుండి వచ్చే నీటితో పాఠశాల ప్రాంగణమంతా జలమయమైంది. ఈ పరిస్థితిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. హనుమంతరావు , కొణిదెల గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన తక్షణమే స్పందించి మినీ జెసిబి ద్వారా పాఠశాల ప్రాంగణాన్ని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సహకారంతో భారీ స్థాయిలో నిల్వ ఉన్న నీటిని కాలువ తవ్వించి బయటకు పంపే ఏర్పాటు చేయించారు. వెను వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు ఇబ్బంది కలగకుండా వర్షపు నీటిని శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ నవీన్ కు పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ బీ. నారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు ఎల్లన్న, శివ ప్రసాద్ ఉపాధ్యాయినులు సిల్వియా రేచల్ ,నీరజ, రికార్డ్ అసిస్టెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

### - పోలీస్ యూనిట్ ఆసుపత్రిని ప్రారంభించిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి జూలై 22, (న్యూస్ పల్స్)ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యధికప్రాధాన్యత ఇస్తోందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. స్థానికబాలాజీ కాలనీలోని పోలీస్ క్వార్టర్స్ వద్ద గురువారం ఉదయం పూజాధి కార్యక్రమాలు నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పోలీస్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభించారు. తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ పీఎస్ గిరీషా, అర్బన్ ఎస్ పీ వెంకట అప్పల నాయుడుతో కలిసి ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతోభూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. పోలీసు కుటుంబాలతో పాటు, సామాన్య ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు అందించేలా, మెరుగైన సౌకర్యాలతో పోలీస్ యూనిట్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం శుభపరిణామం గా పేర్కొన్నారు. పోలీస్ యూనిట్ ఆసుపత్రి ఏర్పాటు కు కృషిచేసిన అర్బన్ ఎస్పీ వెంకట్ అప్పల నాయుడు ను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ యూనిట్ ఆసుపత్రిని పోలీసు కుటుంబ సభ్యులతో పాటు, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్బన్ ఎస్పీ వెంకట అప్పల నాయుడు మాట్లాడుతూ ఫార్మసీ,ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్యుల పర్యవేక్షణలో పోలీస్ యూనిట్ ఆసుపత్రి పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పోలీసు కుటుంబ సభ్యులు తో పాటు , స్థానిక సామాన్య ప్రజలు కూడా ప్రాథమిక వైద్యాన్ని పొందవచ్చని తెలిపారు. తిరుపతి నగర కమిషనర్ పీఎస్ గిరీషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగా నగరంలో మరో ఆరు పీ హెచ్ సీ లను నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సుప్రజ పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలి

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



విశాఖపట్నంజూలై 22, (న్యూస్ పల్స్) ఇత్యావసరాల ధరలు తగ్గించాలని టిడిపి జాతీయ పార్టీ నాయకుడు నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు పాడేరు మండలం గుత్తులపుట్టులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.నిరసనను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్,వంట గ్యాస్ తో పాటు అన్ని నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటుతుందని దీని వలన సామాన్యుడి బ్రతుకు దయనీయంగా మారిందని అన్నారు.ఏ నిత్యావసర సరుకులు కొనుక్కోవాలన్న ధరలు బగ్గుమనడంతో ఏమిచేయలేని పరిస్థితి లో ప్రజలు ఉన్నారని ఈ కరోన కాలంలో ధరలు తగ్గించాల్సింది పోయి అధికంగా ధరలు పెచడాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రశ్నిస్తుందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,మాట తప్పని మడమ తిప్పని పరిపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కోడా వెంకట సురేష్ కుమార్,మాజీ ఎంపిటిసి సాగేని బొంజుపడాల్,వంఛర్బ మత్యలింగం,కొంతెలి వెంకట ప్రసాద్,వంతల పుష్ప,కోటిబాబు, శ్రీను,యశోధమ్మ, ఆనంతరావు, బాలరాజు,తో పాటు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గున్నారు.

# కలెక్టరేటు ముందు విద్యార్ధుల ధర్నా

విజయనగరంవిజయనగరం జిల్లాలో కరోనా అనంతరం కళాశాలలు జులై 1 నుండి తెరవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గురువారం విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు జగదీశ్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది విధ్యార్థులు సంక్షేమ హాస్టల్స్ ల్లో చేరిన వారే ఇప్పటికి కళాశాలలు తెరిచి 20 రోజులు అవుతున్నా జిల్లాలో ఉన్నా సంక్షేమ హాస్టల్స్ తెరక పోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలుఆగస్టు 2 తేది నుండి మొదలు అవుతున్నాయి. ఇప్పటికి సంక్షేమ హాస్టల్స్ తరకపోవడం వల్ల పరీక్షలు వ్రాయడానికి విద్యార్థులు చాలా ఇబ్బందికి గరైతున్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్నా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వచ్చిన వారే ఇప్పటికి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించలేదు అని జగదీష్ అన్నారు. దీని వల్ల కళాశాలకు ఎక్కువ మంది వాజరు అవ్వడం లేదు. కావున జిల్లా అధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్స్ తెరిచి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు..

# ఆనందయ్య మందు పంపిణీలో పీఎంపీ, రూడ్స్ సేవలు అభినందనీయం.

### 5 వ పట్టణ సి.ఐ.. పి రామకృష్ణ

నెల్లూరు జూలై 22, (న్యూస్ పల్స్)కరోనాను నివారించేందుకు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని నెల్లూరు 5వ పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక వుడ్ కాంప్లెక్స్ లోని చెక్కపని చేసుకునే కార్మికులకు, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం ఆనందయ్య తయారుచేసిన రోగ నిరోధక శక్తిని పెంపొందించే మందును ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందయ్య మందు పంపిణీలో పీఎంపీ,రూడ్స్ సేవలు ఎంతో అభినందనీయమని, మందుతోపాటు వ్యాక్సిన్ను వేయించుకోవాలని, మాస్కు ధరించాలని, కనీసదూరం పాటించాలని,తరచుగా చేతులు శుభ్ర పరుచుకోవాలని ఆయన కోరారు . ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభిస్తుందని దానిని నిరోధించేందుకు ముందుజాగ్రత్తలు అవసరమన్నారు. కరోనా సమయంలో ఆరోగ్య సిబ్బంది, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, జర్నలిస్టులు చేస్తున్న సేవా అమోఘమని అన్నారు. ఎందరో కరోనాకు బలి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . కరోనా పై వదంతులు నమ్మకుండా అనుమానం కలిగితే వైద్యుల్ని సంప్రదించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా మందును ఉచితంగా ప్రజలకు అందజేశారు .ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యాదర్శి జయప్రకాశ్ మాట్లాడుతూ కరోనా సమయంలో మృతిచెందిన వారికి సంతాపం తెలియజేశారు.ప్రజలు కరోనా వచ్చిన తరవాత బాధపడే కంటే ముందుగా అవగాహన కల్పించుకోవాలని అన్నారు.సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సచివాలయాల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని పరీక్షలు కూడా చేస్తున్నారని ఆయన అన్నారు .ప్రభుత్వం నిర్వహిస్తున్న విధులతో పాటు ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమములో స్టేషన్ యస్.ఐ లక్ష్మణరావు, పీఎంపీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్,సభ్యులు జి.శేషయ్య,డి. శ్రీనివాసులు,రూడ్స్ అధ్యక్షులు షేక్ రసూల్,సభ్యులు వసుందర, సుబాన్,రాజేష్,నారాయణ,మన్సూర్ పాల్గొన్నారు.

# కోనసీమలో రెచ్చిపోతున్న నకిలీ అధికారులు

అమలాపురంతూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో సేల్స్ ట్యాక్స్ అధికారులమని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ ముఠా గుట్టు రట్టయింది. సేల్స్ ట్యాక్స్ అధికారులమని చెప్పి లోడుతో వెళుతున్న వాహనాలనుఈ ముఠా ఆపి బెదిరించి సొమ్ములు దోచుకుంటుంది. దీంతో అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో ముగ్గురిపై కేసు నమోదు అయింది. అమలాపురం నల్లవంతెన నుంచి ఈదరపల్లికి వెళ్లే బైపాస్ రోడు లో జూన్ 24న ముగ్గురు స్విఫ్ట్ కారులో వచ్చి లోడుతో వెళ్తున్న వాహనాన్ని ఆపి ఈదరపల్లికి చెందిన డ్రైవర్ గూడపాటి స్వరూపకుమార్పై దౌర్జన్యం చేసి సేల్స్ ట్యాక్స్ అధికారులమని బెదిరించి అతడి జేబులో ఉన్న రూ.5 వేలు దోచుకున్నారు. స్విఫ్ట్ కారుపై సేల్స్ ట్యాక్స్ పేరుతో నెంబర్ ప్లేట్ పెట్టుకున్నారు. వాహనం మళ్లీ అదే ప్రాంతంలో కనపడటంతో అనుమానంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసారు. రంగంలోకి దిగిన పోలీసులు కాగితపల్లి శివన్నారాయణ, పాలగుమ్మి సూరిబాబు, కొప్పర్తి వీరషణ్ముకం దోపిడీలకు పాల్పడుతున్నారని గుర్తించి ముగ్గురు పై కేసు నమోదు చేసారు. ఎవరైనా పోలీసులు, విలేకరులమని,వివిధ శాఖల అధికారుల మని చెప్పి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అమలాపురం డీఎస్పీ మాధవ రెడ్డి హెచ్చరించారు.

# వైయస్సార్ కాపు నేస్తం పథకం ప్రారంభం

### కాపులను ఆదుకునే ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వం శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు

మండపేట సంక్షేమ కార్యక్రమాల అమలులో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే నెంబర్ ఒన్ స్థానంలో నిలుస్తుందని శాసనమండలి సభ్యులు, వైసీపీ మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో వైయస్సార్ కాపు నేస్తం పథకాన్ని గురువారం శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి లతో కలిసి ప్రారంభించారు. సభకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు అధ్యక్షత వహించారు. చైర్ పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి అక్కచెల్లెమ్మలు ఆనందంగా గడపాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోరుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే ప్రతి మహిళకు ఏదో ఒక ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా చూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ కాపు నేస్తం పథకాన్ని 45 సంవత్సరాలు నిండిన ప్రతి పేద కాపు మహిళ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకం వలన రాష్ట్రంలో ఉన్న ఎంత మంది కాపు మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు మాట్లాడుతూ కాపు నేస్తం పథకం ద్వారా 45 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల లోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన పేద మహిళలకు సంవత్సరమునకు 15000 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్టానికి సంబంధించి సుమారు 480 కోట్లు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. మండపేట నియోజకవర్గానికి సంబంధించి మండపేట పట్టణానికి సంబంధించి 1316, మండపేట మున్సిపాలిటీకి సంబంధించి 634, రాయవరం మండలానికి సంబంధించి 607, కపిలేశ్వరపురం మండలానికి సంబంధించి 1341 మంది లబ్ధిదారులు

ఈ పథకంలో లబ్ధి పొందనున్నారని అన్నారు. మొత్తం 3898 మందికి ఐదు కోట్ల ఎనభై నాలుగు లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్, ఎంపీడీవో ఐదం రాజు, వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వనజ రెడ్డి, మీగడ శ్రీనివాస్, పిల్లి గణేశ్వరరావు, దూలం వెంకన్న బాబు, ముమ్మిడివరపు బాపిరాజు, పోతంశెట్టి ప్రసాద్, గ్రంధి శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, పిల్లా వీరబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

విజయవాడకాంగ్రెస్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. గురువారం నాడు చలో రాజ్ భవన్ కు పిలుపునిచ్చిన ఏపీ కాంగ్రెస్ నేపథ్యంలో రాజ్ భవన్ కు బయలు దేరిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, నేతల మధ్య వాగ్వాదం నెలకొంది. ఏపీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ ,తులసిరెడ్డి, మాజీ ఎంపీ హర్షకుమార్,గిడుగు రుద్రరాజు లను పోలీసులు అరెస్ట్ చేసారు. శైలజానాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్ తో ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతోంది. రాహుల్ గాంధీ తో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారు. మోదీ తక్షణమే రాజీనామా చేయాలి. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

# ఫోన్ హ్యాకింగ్ కి బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహా యాదవ్

నంద్యాల జూలై 22, (న్యూస్ పల్స్)ఫోన్లు హ్యాంకింగ్ ను ఖండిస్తూ ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు గురువారం నాడు చేపట్టిన చలో రాజ్ భవన్ ముట్టడికి నంద్యాల పార్లమెంట్ జిల్లా నుండి డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు తరలి వెళ్లారు. పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యలయం నుండి ర్యాలి చేపట్టగా మోడీ డౌన్ డౌన్ అమిత్ షా రాజీనామా చేయాలని నినాదాలతో ర్యాలీ కొనసాగగా మధ్యలోనే పోలీసులు గట్టి బందోబస్తు తో అందరిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. ఈ క్రమం లో పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపులాట జరిగింది. పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కి తరలించగా నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్ , అజిత్ సింగ్ నగర్ నార్త్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. లక్ష్మీనరసింహ యాదవ్ తోపాటు , ఏపీపీసీసి వర్కింగ్ ప్రెసిడెంట్ లు తులసి రెడ్డి , మస్థాన్ వలి ,మరియు రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి రాజీవ్ రత్నం , మాజీ ఎంపీ హర్షకుమార్ తదితరుల రాష్ట్ర నాయకులను మరియు నంద్యాల పార్లమెంట్ జిల్లా నిర్వాహణ కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, జిల్లా కార్యదర్శి జనార్ధన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ విజయ్ యాదవ్, రాజశేఖర్ తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సంధర్బంగా జె.లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ బిజేపీ పార్టీ కాంగ్రెస్ పార్టీ ని ఎదురుకోలేక చాలా చీప్ ట్రిక్స్ తో కాంగ్రెస్ పార్టీ ముఖ్యుల ఫోన్ నంబర్ల ను ట్యాపింగ్ చేస్తున్నారని ఇంత చేతకాని ప్రభుత్వాన్ని ఎక్కడ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రజా క్షేత్రం లో నీతిగా న్యాయం గా ఉండాలి గాని అధికారం కోసం ఇలాంటి చీప్ ట్రిక్స్ ఏంటని ప్రశ్నించారు.

# ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లులు తప్పక ఇవ్వాలి

### వ్యవసాయ అధికారి శివ శంకర్

మంత్రాలయం జూలై 22, (న్యూస్ పల్స్) మందుల దుకాణాలలో రైతులు ఎరువులు మరియు పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా కొనుగోలు బిల్లలు ఇవ్వాలి అని వ్యవసాయ అధికారి శివశంకర్ పేర్కొన్నారు .గురువారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు మరియు పెస్టిసైడ్స్ డీలరు ఓ ఫామ్ మరియు పీసీ లు తయారు చేసుకొన్న డీలర్లు మాత్రమే రైతులకు పురుగుమందులు విక్రయించాలని తెలిపారు .నఖిలీ ఎరువులు నకిలీ పురుగు మందులు రైతులకు విక్రయిస్తే లైసెన్స్ క్యాన్సల్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలా మంది రైతులు డీలర్లు రైతులకు కొనుగోలు చేసిన ఎరువులు మరియు పురుగు మందులకు కొనుగోలు బిల్లులు ఇవ్వడం లేదని రైతులు చర్చించుకుంటున్నారు అని అన్నారు. కాబట్టి డీలర్లు అందరూ రైతులకు వారు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. బిల్లులు ఇవ్వలేని పక్షంలో డీలర్లకు లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు మాలపల్లి గ్రామంలో ఉరుకుంద ఈరన్న స్వామి ట్రేడర్స్ మరియు వైభవ్ ట్రేడర్స్ మందుల షాపులను తనిఖీ చేశారు.

## కాపు వర్గాల అభివృద్ధే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

నందికొట్కూరు జూలై 22, (న్యూస్ పల్స్) వరుసగా రెండో ఏడాది వైయస్ఆర్ కాపు నేస్తం. రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,27,244 మంది× పేద అక్క చెల్లెమ్మలకు రూ.490.86 కోట్లు ఆర్థిక సాయం. మన నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 30 మంది అక్క చెల్లెమ్మలకు లబ్ధి.నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ డి.సుధాకర్ రెడ్డి మరియు కమిషనర్ అంకిరెడ్డి లబ్ధిదారులకు అంగీకార పత్రాన్ని అందజేశారు. అదే విధంగా పట్టణంలోని 14వ సచివాలయంలో 12,13,14,27వ వార్డు కౌన్సిలర్లు యం.సమీర భాను గారు, శాంత కుమారి,లాలు ప్రసాద్ , మనపాడు అశోక్ మరియు వార్డు ఇంచార్జ్ లు ఉస్మాన్ బేగ్ , పి.రమేష్ మరియు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు అంగీకార పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అర్షపోగు ప్రశాంతి , వార్డు ఇంచార్జ్ బొల్లెద్దుల రామక్రిష్ణ , రవిద్రా రెడ్డి గారు,చాంద్ భాష పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో శాకాంబరీదేవి ఉత్సవాలు ప్రారంభం

విజయవాడ జూలై 22, (న్యూస్ పల్స్) ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో శాకాంబరీదేవి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. 3 రోజుల పాటు శాకాంబరీదేవి ఉత్సవాలు జరగనున్నాయి. ఇంద్రకీలాద్రిపై ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. అమ్మవారిని ఆకుకూరలు, పళ్లు, కూరగాయలతో బుధవారం అమ్మవారిని అలంకరణ చేశారు. తొలుత దాతలు ఇచ్చిన నిమ్మకాయలు, కూరగాయలకు వైదిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో రుత్వికులు పూజాదికాలు నిర్వహించారు. చివరి రోజున ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించే పండ్లతో ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# నూతన సర్పంచులకు విధులు నిధుల గురించి అవగాహన సదస్సు

### సర్పంచులు అందరూ పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగివ్వుండాలి

### నంద్యాల సబ్ కలెక్టర్ చహత్ బాజ్ పాయ్

నంద్యాల జులై 22 ( విభారె) నంద్యాల రెవెన్యూ డివిజన్ లో నూతనముగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్ ల శిక్షణ శిబిరాన్ని నంద్యాల సబ్ కలెక్టర్ చహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు.గురువారం నంద్యాల ఆర్ అండ్ బీ. అతిథిగృహం నకు సమీపంలోని సీ యల్ ఆర్ భవనంలో జరిగిన నంద్యాల రెవెన్యూ డివిజన్ లో నూతనముగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్ ల శిక్షణ శిబిరాన్ని కి నంద్యాల సబ్ కలెక్టర్ హత్ బాజ్ పాయ్. మార్కుఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి. నంద్యాల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి భాస్కర్ . డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. నంద్యాల సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచులు అందరూ పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని. వారికి ఇచ్చే ఈ మూడు రోజుల శిక్షణ లో గ్రామ సర్పంచులకు ఉన్నటువంటి విధులను. గ్రామ పంచాయతీకి వచ్చినటువంటి నిధులను ఏ విధముగా ఖర్చు చేయాలి అన్న విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థ ప్రతి గ్రామంలోనూ ఏర్పడి ఉన్నదని వీరితో పాటు ప్రతి 50 గృహాలకు ఒక వాలంటరీ లను నియమించి ఉన్నారని ప్రతి సర్పంచి ఈ వ్యవస్థతో సమన్వయంగా వ్యవహరించి వారివారి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించాలి అన్నారు.మార్కుఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాపూజీ కలలు గన్న రామ రాజ్యం ఏర్పాటు కొరకే మన రాష్ట్రము లో ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ ను ప్రవేశపెట్టిందని ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి చేరాలనే ఉద్దేశంతో 50 గృహాలకు ఒక వాలెంటర్ ని ఏర్పాటు చేసి వారి ద్వారా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడప వద్దకు చేరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి గ్రామ సర్పంచి మన గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించాలి అన్నారు. ప్రభుత్వము చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం గ్రామాల్లో అమలు అయ్యేలా చూడటం ప్రతి సర్పంచ్ విధి అన్నారు. డి ఎల్ డి ఓ. భాస్కర్ .డివిజినల్ పంచాయితీ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులకు మూడు రోజులపాటు ప్రాథమిక శిక్షణా కార్యక్రమమును ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమం గురువారం నుండి ఆగస్టు నెల 14 వ తారీకు వరకు నిర్వహించబడతాయి అన్నారు. తొలుతగా మహిళామణులకు రెండు బ్యాచ్ లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నుంచే ప్రారంభించామన్నారు. నంద్యాల డివిజన్ లోని 306 సర్పంచులకు గాను 4000 జనాభా లోపల ఉన్న 255 గ్రామ సర్పంచు లకు నంద్యాల యందు శిక్షణ ఇస్తారని తెలిపారు. నాలుగు వేల జనాభా దాటిన గ్రామ సర్పంచు లకు కాళహస్తి మరియు బాపట్ల లోని శిక్షణ ఆలయాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో సర్పంచులు సంపూర్ణంగా అవగాహన చేసుకునేందుకు పవర్ పాయింట్ ద్వారా నైపుణ్యం గలిగిన శిక్షకులు సుబ్రహ్మణ్యం శర్మ. వై పుల్లయ్య వారిచే శిక్షణ ఇస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని గ్రామ సర్పంచులు. నంద్యాల ఏ పి డి. డివిజనల్ పంచాయతీ కార్యాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 న. గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలు

### ఆశ్రమంలో విశేష పూజా కార్యక్రమాలు

కర్నూల్ జూలై 22, (న్యూస్ పల్స్)పూజ్యశ్రీ హిమాలయ గురుదేవుల దివ్య ఆశీస్సులతో గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలను ఘనంగా జరపడానికి కర్నూలు శాంతి ఆశ్రమం ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలో ఉండే శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలను ఈనెల 24వ తేదీ శనివారం ఆశ్రమంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్టు అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జులై 24 వ తేదీ శనివారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఐదు గంటల నుండి గురు పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు అభిషేకాలు, ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు హోమ కార్యక్రమాలు సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు గో పూజ కార్యక్రమాలు సాయంత్రం ఆరున్నర గంటల నుండి సప్త ఋషి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున భక్తులందరూ ఆశ్రమానికి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అలాగే స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కనీసం మౌలిక సదుపాయాలు లేవు

### ప్రజలు పన్నులు ఎందుకు కట్టాల

### సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ డిమాండ్

నంద్యాల జూలై 22, (న్యూస్ పల్స్)పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లోని మొదటి నీళ్ల ట్యాంకు ఎదురుగా 37 వ వార్డు లో రోడ్ల పైన వర్షపు నీరు మురికి నీరు నిల్వ ఉండడం వలన అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై నిలచిన నీటిలో చేపలు పడుతూ నిరసన వ్యక్తం చేసినట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ నందమూరి నగర్ శాఖ కార్యదర్శి హుస్సేన్ సా సహాయ కార్యదర్శి టెంకాయల భాష కాలనీవాసులు ఇస్మాయిల్. డి మా భాష. ఈ సుబ్బు. జావిద్ . ఎస్ మా భాష తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి .కె ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి నగర్ ఏర్పడి 40 సంవత్సరములు కావస్తున్నది కానీ ఇంత వరకు అక్కడ అనేక ప్రాంతాలలో డ్రైనేజీలు లేవు.సిసి రోడ్లు లేవు .వీధిదీపాలు లేవు. వర్షాకాలం వచ్చిందంటే అక్కడి ప్రజలు పాములతో తేల తో దోమలతో ఇబ్బందులు పడుతూ ఉంటారని తెలిపారు. కానీ మున్సిపల్ అధికారులు ఈ సమస్యలను ఏమాత్రం పట్టించుకోరు కానీ వారికి పన్నులు మాత్రం కట్టాలి ఇదెక్కడి న్యాయం అన్నారు . 37 వ వార్డు లో ని మొదటి నీళ్ల ట్యాంకు ఎదురుగా వీధులలో మురికి నీరు. వర్షపు నీరు. నిలువ ఉండడం వలన ఆ రహదారులలో మసీదుకు వెళ్లేవారు అక్కడ నివసించే వారు కాళ్లు పగుళ్లు వచ్చి పుండ్లు ఏర్పడి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక వెంటనే మున్సిపల్ అధికారులు అక్కడి సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. లేనియెడల అక్కడి ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున మున్సిపాలిటీ ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పార్లమెంట్ లో వైసీపీ గేర్ మార్పు

విజయవాడ, జూలై 22, (న్యూస్ పల్స్)పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కి గుండెకాయ వంటిది. ఇందులో ఎవరికి ఏ సందేహం లేదు. అలాగే ఈ ప్రాజెక్ట్ ను తన హయాంలో ఎలాంటి సమస్యలు పూర్తి చేయాలిసిన బాధ్యత ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ ఆర్ పార్టీ దే. దీనిని తలపెట్టింది వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా అయితే పూర్తి చేసింది ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి అన్న ఖ్యాతి రావాలి. ఇది మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్ కల కూడా. ఎందుకంటే ఆ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం పదేళ్ళపాటు ఎక్కిన గడప ఎక్కకుండా ఢిల్లీ నుంచి తమిళనాడు వరకు పర్యటించి అందరిని ఒప్పించి కీలకమైన అనుమతులను వైఎస్ ఆదేశాలతో సాధించింది ఉండవల్లి అరుణ కుమార్ కాబట్టి దానిమీద ఆయనకు అంత ప్రేమ. అయితే నిర్వాశితుల అంశంలో జగన్ సర్కార్ దగా చేస్తుందని ఇటీవల మరోసారి గొంతెత్తారు ఉండవల్లి. ఇది చాలా సీరియస్ గా తీసుకొని పక్షంలో అపకీర్తి జగన్ అంటగట్టుకుంటారని ఓపెన్ గానే చెప్పారు మాజీ ఎంపి.ఉండవల్లి అరుణ కుమార్ మీడియా సమావేశం పెట్టి పోలవరంపై తన సలహాలు, సూచనలు, విమర్శలు చేశాకా వైసీపీ లో కదలిక ఏర్పడింది. ముఖ్యమంత్రి జగన్ పోలవరం పర్యటనకు వారం క్రితమే బయల్దేరాలిసిఉంది. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన తాజాగా పర్యటించారు. ఇకపై పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జగన్ సీరియస్ గానే ముందుకు వెళ్తారన్న సంకేతాలు వైసిపి నుంచి స్పష్టం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధుల కోతతో నిర్వాసితుల వెతలు తీర్చలేని దుస్థితిలో జగన్ సర్కార్ ఉంది.అందుకే పార్లమెంట్ లో సైతం ఆ పార్టీ గతంలో లేని దూకుడు ను ప్రదర్శించింది. పోలవరం పై కేంద్రం చట్టంలో ఉన్నా సవరించిన అంచనాల ప్రకారం నిధులు మంజూరు చేయడంలో కొర్రీలు వేస్తుంది. ప్రాజెక్ట్ అయితే పూర్తి అవుతుంది కానీ ఎప్పటికి ముంపు బాధితుల పునరావాసానికి సొమ్ములు ఇవ్వని పరిస్థితి స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలోనే విభజన చట్టం అమలుకు పార్లమెంట్ లో ఎందుకు వైసీపీ నిలదీయలేకపోతోంది అని ఉండవల్లి అరుణ కుమార్ చాలాకాలంగా మొత్తుకుంటున్నారు.

# మరో బెర్ముడా ట్రయాంగిల్.. అక్కడికి వెళ్తే తిరిగి రాలేరు!



బెర్ముడా ట్రయాంగిల్..' ఇది చాలా మందికి సుపరిచితమే. వాయువ్య అట్లాంటిక్ మహాసముద్రంలోని ఒక ప్రాంతం ఇది. దీన్నే 'డెవిల్స్ ట్రయాంగిల్' అని కూడా అంటారు. ఈ ప్రాంతం యొక్క మిస్టరీ ఏంటనేది ఇప్పటి వరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు. మరి అంతగా ఇందులో ఏముందీ అన్నప్పుడు.. ఇదొక ప్రమాదకర ప్రాంతం. అంతు చిక్కని ప్రమాదకర ప్రాంతం. ఎంతలా అంటే.. అక్కడికి వెళ్లిన వారు ఇప్పటి వరకు తిరిగి రాలేదు. ఆ ప్రాంతం మీదుగా వెళ్లేందుకు ప్రయత్నించిన భారీ నౌకలు అవతలి వైపునకు చేరుకోలేదు. వెనక్కి తిరిగి కూడా రాలేదు.నౌకలు రాలేదంటే.. అక్కడ ఏదైనా సుడిగుండం లాంటిది ఉందని కాసేపు అనుకుందాం. అదే.. భారీ ఓడలను సైతం మింగేస్తుందని అనుకుందాం. కానీ.. ఆకాశంలో వెళ్లే విమానాలు సైతం ఆ ప్రాంతానికి చేరుకోగానే.. అదృశ్యమైతే ఎలా ఉంటుందీ? ఇదే.. అంతు చిక్కని ప్రశ్న. ఇప్పటి వరకు చాలా ఓడలు విమానాలు ఆ బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతం వద్దకు వెళ్లి కనిపించకుండా పోయాయి. అలా.. ఎందుకు జరిగింది? దానికి కారణం ఏంటీ? అన్నది ఎవ్వరూ కనిపెట్టలేకపోయారు.దీంతో.. ఎవరికి తెలిసిన కథలు వారు అప్లై చేసుకున్నారు. ఎవరికి తెలిసిన సిద్ధాంతాలు వారు వర్తింపజేసుకున్నారు. చేసుకుంటున్నారు. మానవ తప్పిదాలే ఈ ఘటనలకు కారణాలు అయి ఉండొచ్చని కొందరు అంటే.. ప్రకృతి వైపరీత్యాలు ఏవైనా కారణం కావొచ్చని మరికొందరు అంటున్నారు. ఇంకొందరు గ్రహాంతర వాసులు కారణం కావొచ్చని ఇంకొందరు చెప్పారు. అయితే.. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పినప్పటికీ.. వాస్తవం ఏంటన్నది మాత్రం ఇప్పటి వరకూ తెలియలేదు. ఇప్పటి వరకూ బెర్ముడా ట్రాయాంగిల్ మిస్టరీగానే ఉండిపోయింది.అయితే.. ఇదేవిధమైన ప్రాంతం భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ – టిబెట్ మధ్య ఉంది. ఆ ప్రాంతాన్ని 'షాంగ్రి – లా వ్యాలీ' అంటారు. ఇదొక లోయగా చెబుతారు. దీని గురించి చరిత్రలో చాలా వరకు కథనాలు ఉన్నాయి. ఇక్కడ సమయం ఆగిపోతుందని అంటారు. అంటే.. కాలం స్తంభించిపోతుందట. అందువల్ల వయసు పెరగడం అనేది ఉండదట. ఇక్కడికి వెళ్లిన వారు కావాల్సినంత కాలం జీవించొచ్చు అని ఒక నమ్మకం. ఈ విధమైన విశ్వాసాలు ఎన్నో ఉన్నాయి. అయితే.. ఎప్పటికప్పుడు ఈ విషయం వెలుగులోకి వస్తుండడంతో చర్చ ఎక్కువగా జరుగుతోంది.అయితే.. ఎన్నో దశాబ్దాల కాలం నుంచి ఈ షాంగ్రి – లా వ్యాలీ గురించిన చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతం ఎక్కడ ఉంది? అని తెలుసుకునేందుకు చాలా మంది ప్రయత్నించారు. ఎంతో మంది ఎన్నో విధాలుగా ప్రయత్నాలు కొనసాగించారు. అరుణాచల్ ప్రదేశ్ – టిబెట్ మధ్య ఈ ప్రాంతం కోసం గాలించారు. కానీ.. దాన్ని కనిపెట్టలేకపోయారు. అయితే.. దీనిపై పలు కథలు ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయి.ప్రఖ్యాత తంత్ర రచయిత అరుణ్ కుమార్ శర్మ దీనికి సంబందించి 'దట్ మిస్టీరియస్ వ్యాలీ ఆఫ్ టిబెట్' అనే పుస్తకంలో ఈ షాంగ్రి – లా వ్యాలీ గురించి ప్రస్తావించాడు. దీని ప్రకారం.. ఈ ప్రపంచంలో ఏదైనా వస్తువు లేదా ఎవరైనా వ్యక్తులు కనిపించకుండా పోయే ఫస్ట్ ప్లేస్ బెర్ముడా ట్రయాంగిల్ అని రాసుకొచ్చారు. ఆ తర్వాత స్థానంలో షాంగ్రి లా వ్యాలీ ఉందని చెప్పారు. ఇక ఈ లోయ గురించి టిబెట్ లోని 'కాల్ విజ్ఞాన్' లో కూడా ప్రస్తావించారు. అదేవిధంగా.. జేమ్స్ హిల్టన్ రాసిన 'లాస్ట్ హోరిజన్' అనే బుక్ లోనూ దీని గురించి రాశారు. అయితే.. ఇదొక ఊహాజనిత ప్రదేశమే తప్ప వాస్తవం కాదని రాశారు. మొత్తానికి ప్రపంచంలో మానవాతీత శక్తులు ఏవో ఉన్నాయని భావించే ప్రాంతాల్లో బెర్ముడా ట్రయాంగిల్ తోపాటు 'షాంగ్రి – లా వ్యాలీ' కూడా చేరింది. మరి ఇందులో వాస్తవం ఎంత అనేదానికి కాలమే సమాధానం చెప్పాలి.

## టాలీవుడ్ లో ఇది కొత్త ట్రెండ్ కాబోతుందా?

సినిమా ఇండస్ట్రీలో ఒక్కో టైమ్ లో ఒక్కో ట్రెండ్ నడుస్తూ ఉంటుంది. రాబోయే రోజుల్లో ప్రతి సినిమాకు ఒక ప్రమోషనల్ సాంగ్ ఉండబోతుందా అంటే ఔను అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలను ఎంతగా తీసినా వాటిని ప్రమోషన్ చేయడం కోసం అంతకు మించి కష్టపడాల్సిన అవసరం ఉంది. సినిమా జనాల వద్దకు వెళ్లే వరకు చాలా ప్రమోషన్ లు చేయాలి.. సినిమా ను చూడాలి అనిపించేలా జనాల్లో ఆలోచన తీసుకు వచ్చేలా ప్రమోషన్స్ జరగాలి. అప్పుడే జనాలు సినిమాలు చూసేందుకు వస్తారు. సినిమా సక్సెస్ అయినా కూడా ప్రమోషన్ సరిగా లేకుంటే కమర్షియల్ గా దెబ్బ తీసిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ప్రమోషన్ కోసం కాస్త ఎక్కువ ఖర్చు పెట్టి క్రియేటివిటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముందు ముందు ప్రతి సినిమాకు కూడా ఒక ప్రమోషనల్ సాంగ్స్ ఉంటాయని ప్రస్తుత పరిస్థితులను బట్టి కొందరు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం రామ్ చరణ్.. ఎన్టీఆర్ లు హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఆర్ ఆర్ ఆర్ కోసం భారీ ఎత్తున ఒక ప్రమోషనల్ సాంగ్ ను చిత్రీకరిస్తున్నారు. సినిమా లో కథానుసారంగా వచ్చే పాటలు ఉంటాయట. అయినా కూడా కూడా ప్రమోషనల్ సాంగ్ అంటూ ప్రత్యేకంగా ఇద్దరు హీరోలపై భారీ ఎత్తున తెరకెక్కించేందుకు జక్కన్న ఏర్పాట్లు చేస్తున్నాడు. అందుకోసం భారీ సెట్టింగ్ ను కూడా వేయించాడు. ఇద్దరు హీరోలతో పాటు వందల మంది డాన్సర్ల తో ఈ పాట ను చిత్రీకరించబోతున్నారట. సినిమా ప్రమోషన్ లో ఆ పాట చాలా కీలకం అవ్వబోతుందట.

# అమలాపాల్ 'కుడి ఎడమైతే' సరికొత్త హోప్!



టాలీవుడ్ లో పెరుగుతోన్న ఓటీటీ రిలేటెడ్ అవకాశాలు నటీనటులకు పెద్ద అడ్వాంటేజ్ గానే కనిపిస్తోంది. క్రైసిస్ మొదలైన నాటి నుంచి టాలీవుడ్ ప్రముఖులు సొంత ఓటీటీలపై ఆసక్తి చూపిస్తున్నారు. అవకాశం ఉన్న బడా ఎంటర్ ప్రెన్యూర్స్ సొంతంగా ఓటీటీలు ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే అల్లు అరవింద్ 'ఆహా' తో బెస్ట్ కంటెంట్ ని అందించే ప్రయత్నం చేస్తోన్న సంగతి తెలిసిందే. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లతను ఆహా లో రిలీజ్ చేస్తూ అల్లు అరవింద్ తన ఆలోచన సరైనదేనని నిరూపిస్తున్నారు. కంటెంట్ బాగుంది అనుకుంటే కొంత రిస్క్ చేయడానికి సైతం ఆహా వెనుకడుగు వేయలేదు.ఇప్పటికే స్ట్రెయిట్ ఒరిజినల్ కంటెంట్ తో పాటు అనువాద చిత్రాలతోనూ ఆహా తనదైన మార్క్ వేస్తోంది. గొప్ప ఆదరణ పొందిన సినిమాలు ఆహాలో ఉన్నాయి. తాజాగా ఈ నెల 16న రిలీజ్ అయిన 'కుడి ఎడమైతే' అనే వెబ్ సిరీస్ తోను మరో సక్సెస్ దక్కింది. ఇందులో అమలాపాల్– రాహుల్ విజయ్ జంటగా నటించారు. 'యూటర్న్' చిత్ర దర్శకుడు పవన్ కుమార్ తెరకెక్కించారు. అమలాపాల్ పలు వెబ్ సిరీస్ లలో నటించినా ఆ ఇద్దరికి ఇది తొలి ప్రయత్నం. వెబ్ సిరీస్ మొదటి ప్రయత్నంలో సక్సెస్ అయి చూపించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. పవన్ కుమార్ మంచి కంటెంట్ తో తెరకెక్కించారు కాబట్టే సక్సెస్ అందుకున్నారంటూ నెటి జనులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు.డిఫరెంట్ జోనర్ అయిన టైమ్ లూప్ డ్రామా కంటెంట్ తో తెరకెక్కిన 'కుడి ఎడమైతే' లో ప్రతీ పాత్రను చాలా ఆసక్తికరంగా మలిచారు. ఇందులో అమలాపాల్ కఠినమైన పోలీస్ అధికారిణి పాత్రలో కనిపిస్తారు. ఆమె కథలో పాత్ర నేరేషన్ ఎంతో ఆసక్తికరంగా మలుపు తిరుగుతుంది. అనుకోకుండా ఆమె ప్రొఫెషనల్.. పర్సనల్ లైఫ్ లో జరిగే సంఘటనలపై అమలాపాల్ ఎలా పోరాటం చేసారన్నది ఆసక్తికరంగా చూపించడంతో ప్రశంసలు కురుస్తున్నాయి.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190